సాక్షి తిరుపతి

శనివారం । 28 । జనవరి । 2023



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.58,860
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,257
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.70,600
రిటైల్ వెండి గ్రాము	రూ.72.60

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	31	18
చిత్తూరు	31	17
తిరుమల	27	14
గూడూరు	32	21
నగరి	32	19



కాలుష్యం.. పంటలకు విషం

శ్రీకాళహస్తి రూరల్: కాపుగేన్నేరి సమీపంలోని పరిశ్రమ నుంచి పంట పొలాలపైకి కాలుష్యపు నీరు రావడంతో భూసారం తగ్గిపోతోంది. ఎన్ని మందులు వేసి.. పంటలు మార్చినా పంట దిగుబడి రావడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

...8లో

న్యూస్‌రీల్

ముక్కంటి సేవలో జిల్లా ప్రొటోకాల్ జడ్జి



న్యాయమూర్తితో ఆలయ అధికారులు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శుక్రవారం తిరుపతి 3వ అడిషనల్ జిల్లా ప్రొటోకాల్ జడ్జి వై.వీరరాజు కుటుంబ సమేతంగా దర్శించుకునారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం అందించగా అధికారులు స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తి న్యాయస్థాన సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి నరేంద్ర, ఆలయ అధికారులు నాగభూషణంయాదవ్, సుదర్శన్, సురేష్‌రెడ్డి, శ్రీనాథ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

రథ సప్తమికి పెంచలకోన ముస్తాబు



సిద్ధమవుతున్న వాహనాలు

రాపూరు: రథసప్తమికి పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముస్తాబవుతోంది. శనివారం జరిగే ఈ వేడుకల్లో స్వామివారు ఏడు వాహనాల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేయనున్నారు.

ఉగాది నాటికి 24,756 ఇళ్లు సిద్ధం



తిరుపతి అర్బన్: ఉగాది నాటికి 24,756 ఇళ్లు పూర్తిచేస్తామని గృహనిర్మాణశాఖ జిల్లా ఇన్‌చార్జి పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. పల్నాడు జిల్లాలో ఈఈగా పనిచేస్తున్న ఆయన తిరుపతి ఈఈగా నియమించడంతోపాటు జిల్లా ఇన్‌చార్జి పీడీగా బాధ్యతలు అప్పగించారు. ఆ మేరకు ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ నాణ్యతతో పాటు వేగవంతంగా ఇంటి నిర్మాణాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

డీ ఫార్మశీ కోర్సులో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి కపిలతీర్థం రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2022-23 విద్యాసంవత్సరానికి సంబంధించి డీ ఫార్మశీ కోర్సులో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశం పొందవచ్చని ప్రిన్సిపల్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బైపీసీ, ఎంపీసీలో ఉత్తీర్ణులైన వారు ఈ కోర్సుకు అర్హులని, సీటు కావాల్సిన వారు పది, ఇంటర్ సర్టిఫికెట్లు, 6 నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్స్, కుల, ట్రాన్స్‌ఫర్, మైనారిటీ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు ఒరిజినల్‌తో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో ఫార్మశీ విభాగంలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 99667 61446, 99088 57585 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఒక్కరోజు బ్రహ్మోత్సవం.. చూసితరిద్దాం!



ముస్తాబైన శ్రీవారి ఆలయం



- నేడే రథసప్తమి
- తిరుమలలో భారీ ఏర్పాట్లు
- ఏడు వాహనాలపై విహరించనున్న మలయప్ప
- ఆకట్టుకుంటున్న పుష్పాలంకరణ

రథసప్తమికి తిరుమల సర్వాంగసుందరంగా ముస్తాబైంది. సూర్యజయంతిని పురస్కరించుకుని శనివారం రథసప్తమిని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేపట్టింది. భక్తుల రద్దీకనుగుణంగా ప్రత్యేక క్యూలు, చలువ పందిళ్లు సిద్ధం చేసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి ఉండే భక్తుల కోసం అన్నప్రసాదాలు, చంటి పిల్లలకు వేడి పాలు అందించనుంది. శ్రీవారి ఆలయంలో ఏర్పాటు చేసిన పుష్పాలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది.

తిరుమల: సూర్యజయంతి సందర్భంగా శనివారం తిరుమల శ్రీవారు ఆలయంలో రథసప్తమిని నేత్రపర్వంగా నిర్వహించనున్నారు. ఉదయం నుంచి మలయప్ప ఏడు వాహనాలపై విహరిస్తూ భక్తులను కనువిందు చేయనున్నారు. ఒక్కరోజు బ్రహ్మోత్సవంగా పిలిచే ఈ వేడుకకు టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు.

నిరంతరం అన్నప్రసాదాల వితరణ

తిరుమలలోని గ్యాలరీలు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్- 1, 2, నారాయణగిరి షెడ్లు, క్యూలైన్లు, మినీ అన్నప్రసాదం కేంద్రాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, టీ , కాఫీ, వేడి పాలు పంపిణీ చేయనున్నారు. వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్, పీఏసీ -2, 4, వైకుంఠం క్యూ కాంప్లెక్సులో అన్నప్రసాద వితరణతో పాటు గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు లక్ష మజ్జిగ ప్యాకెట్లు, రెండు లక్షల పానీయాలు, లక్ష పులిహోర ప్యాకెట్లతోపాటు 7-8 లక్షల ఆహార పొట్లాలు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 230 కొళాయిలు, 178 డ్రమ్ములు కాకుండా మాడ వీధుల్లోని గ్యాలరీలలో 408 పాయింట్ల వద్ద తాగునీటి పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు వెల్లడించారు. టీటీడీ శ్రీవేంకటేశ్వర బాలమందిరం నుంచి 130 మంది విద్యార్థులు సూర్యప్రభ వాహనంలో ఆదిత్య హృదయం పారాయణం చేయనున్నారు.



పూలదండలు తీసుకెళ్తున్న శ్రీవారి సేవకులు



విద్యుత్ వెలుగుల్లో వెంకన్న ఆలయం

(సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు)
సూర్యప్రభ వాహనం

ఉ.9 నుంచి 10 వరకు
చిన్నశేష వాహనం

ఉ.11 నుంచి 12 వరకు
గరుడ వాహనం

మ.1 నుంచి 2 వరకు
హనుమంత వాహనం

మ.2 నుంచి 3 వరకు
చక్రస్నానం

సా.4 నుంచి 5 వరకు
కల్పవృక్ష వాహనం

సా.6 నుంచి 7 వరకు
సర్వభూపాల వాహనం

రాత్రి 8 నుంచి 9 గంటల వరకు
చంద్రప్రభ వాహనం

భద్రతా ఏర్పాట్ల పరిశీలన

రథసప్తమి సందర్భంగా శ్రీవారి ఆలయ మాడవీధుల్లో భద్రతా ఏర్పాట్లను టీటీడీ సీవీఎస్వో నరసింహకిషోర్, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి కలిసి శుక్రవారం పరిశీలించారు. వాహన మండపం, మాడ వీధుల్లోని గ్యాలరీలు, అన్నప్రసాదాల పంపిణీ కోసం చేపట్టిన ప్రవేశమార్గాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మాడ వీధుల్లో ఎస్పీ, టీటీడీ సీవీఎస్వో



మాడవీధులను పరిశీలిస్తున్న జేఈఓ వీరబ్రహ్మం

ఏర్పాట్లను పరిశీలించిన జేఈఓ

తిరుమలలో శనివారం జరగనున్న రథసప్తమి పర్వదినం సందర్భంగా మాడవీధుల్లో చేపట్టిన ఏర్పాట్లను జేఈఓ వీరబ్రహ్మం శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. గ్యాలరీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా ప్రాంతాల్లో డిప్యూటేషన్ విధులు కేటాయించిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట టీటీడీ ఎఫ్ఏసీఏఓ బాలాజీ, చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఈ-2 జగదీశ్వర్‌రెడ్డి, వీజీఓలు బాలిరెడ్డి, మనోహర్, అన్నప్రసాదం ప్రత్యేకాధికారి శ్రీశాస్త్రి తదితరులు ఉన్నారు.





శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ

తుమ్మలగుంటలో రథసప్తమికి సర్వం సిద్ధం



రథసప్తమికి ముస్తాబైన తుమ్మలగుంట కల్యాణవెంకన్న ఆలయం

- నేడు ఏడు వాహనాలపై ఊరేగనున్న కల్యాణ వెంకన్న

తిరుపతి రూరల్: రథ సప్తమి వేడుకలకు తుమ్మలగుంట కల్యాణ వెంకన్న ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఒకేరోజు ఏడు వాహనాలపై విహరించే స్వామి వారి రథసప్తమి వేడుకలను మినీ బ్రహ్మోత్సవంగా పిలవడం పరిపాటి. సూర్యజయంతి పర్వదినాన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి వారు సప్త వాహనాలపై ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. ఇప్పటికే ఆలయంతో పాటు పుష్కరిణి పరిసరాలను శుభ్రం చేసిన ఆలయ సిబ్బంది ప్రత్యేక పుష్పాలతో గర్భాలయాన్ని ముస్తాబుచేశారు. శనివారం ఉదయం 5.30గంటల నుంచే వాహన సేవలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నిర్వాహకులు అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేశారు.



చక్రస్నానానికి సిద్ధమైన పుష్కరిణి

వాహనసేవలు ఇలా..

శనివారం ఉదయం 5.30 నుంచి 7.30 గంటల వరకు – సూర్యప్రభ వాహనం, 9 గంటలకు చిన్నశేష వాహనం, 11కు గరుడ వాహనం, మధ్యాహ్నం ఒంటిగంటకు హనుమంత వాహనం, 2 కు చక్రస్నానం, సాయంత్రం 4 గంటలకు కల్పవృక్ష వాహనం, 6కి సర్వభూపాల వాహనం, రాత్రి 8కి చంద్రప్రభ వాహనంపై స్వామి వారు ఊరేగనున్నారు. జిల్లా నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.



తేలిపోయిన యువ గళం!

- కుప్పంలో నారాలోకేష్ పాదయాత్రకు స్పందన అంతంత మాత్రమే
- జనాలను తరలించినా నిండని సభ
- యువగళం వలంటీర్ల ఓవరాక్షన్

కుప్పం రూరల్: యువగళం పాదయాత్ర మొదటరోజే తేలిపోయింది. దాదాపు రెండు నెలలుగా ఆహా..ఓహో.. అంటూ ఊదరగొట్టినా జనాలను మాత్రం ఆకట్టుకోలేకపోయింది. శనివారం టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన పాదయాత్రకు స్పందన అంతంతమాత్రంగా కనిపించింది. ఆయన కుప్పంలోని లక్ష్మీపురం నుంచి పాదయాత్ర ప్రారంభించగా.. సాయంత్రం కమతమూరు సమీపంలో జరిగిన బహిరంగ సభ జనాలు లేక వెలవెలబోయింది. తమిళనాడు, కర్ణాటక నుంచి జనాలను తరలించినా ఫలితం లేకపోయింది. సభాప్రాంగణం సగభాగం వరకు దాదాపు ఖాళీగా కనిపించింది. లోకేష్‌బాబు ప్రసంగిస్తుండగా మధ్యలోనే జనం వెళ్లడం చర్చనీయాంశమైంది. అడుగడుగునా యువగళం వలంటీర్లు జనాలపై విరుచుకుపడడం స్థానిక టీడీపీ కార్యకర్తలకు విసుగుపుట్టించింది. పాదయాత్ర మార్గంలోని రోడ్లపై చిరుదు కాణాలను కార్యకర్తలు తొక్కుకుంటూ వెళ్లడంతో రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. పలమనేరు–క్రిష్ణగిరి హైవేపై ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోయింది.



వెలవెలబోతున్న సభాప్రాంగణం




రైల్వే ఫ్లైఓవర్ వద్ద ఆగిపోయిన ట్రాఫిక్



ధ్వంసమైన పూల దుకాణం

సైన్స్ పరిశోధనలు మరింత విస్తృతం

- పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఐసర్ డైరెక్టర్ కేఎన్ గణేష్



తిరుపతి మంగళం : సైన్స్ పరిశోధనలను దేశవ్యాప్తంగా విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐసర్)లను తీసుకొచ్చిందని.. వీటి ద్వారా మానవాళికి ఉపయుక్తంగా ఉండేలా సైన్స్ పరిశోధనలు చేస్తున్నట్టు పద్మశ్రీ అవార్డు గ్రహీత, తిరుపతి ఐజర్ డైరెక్టర్ కేఎన్ గణేష్ చెప్పారు. శుక్రవారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఐసర్ ట్రాన్సిట్ క్యాంపస్‌లో మీడియాతో మాట్లాడారు. తనకు పద్మశ్రీ అవార్డు పురస్కారం ప్రకటించడంతో మరింత బాధ్యతగా సైన్స్ పరిశోధనల పట్ల ముందుకెళ్తానని స్పష్టం చేశారు. 2015లో శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలల తాత్కాలిక భవనంలో తిరుపతి ఐసర్ ప్రారంభించినట్టు తెలిపారు. రెండున్నరేళ్లలో కేంద్ర క్యాబినెట్ అప్రూవల్‌తో ఐసర్ సొంత క్యాంపస్ నిర్మాణానికి నిధులు కేటాయించుకోగలిగామని, ఈ ఏడాది చివరిలోపు నూతన ఐసర్ క్యాంపస్‌లోకి అడుగుపెడుతున్నట్టు తెలిపారు. తిరుపతి ఐసర్‌లో నిష్ణాతులైన ప్రొఫెసర్లుండటంతో అనతి కాలంలోనే ఈ సంస్థ ఖ్యాతి విశ్వవ్యాప్తమైందన్నారు.

ఐసర్, ఐఐటీ సంయుక్తంగా పరిశోధనలు

భవిష్యత్తులో విద్యుత్, వ్యవసాయం, జీవావరణ–పర్యావరణంపై ఐసర్, ఐఐటీలు సంయుక్తంగా పరిశోధనలు జరిపేందుకు నిర్ణయించినట్టు గణేష్ తెలిపారు. ఐసర్, ఐఐటీ సంయుక్తంగా అమరరాజా బ్యాటరీస్ సంస్థతో లిథియం బ్యాటరీలను రీసైక్లబుల్ చేయడానికి, ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీతో తక్కువ నీటి సరఫరాతో నూతన క్రాప్‌లపై పరిశోధనలు చేయడానికి నిర్ణయించామన్నారు. ఇటీవల వైరస్‌ల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని.. దీంతో అధునాతన ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ప్రతిష్టాత్మక యూనివర్సిటీలు, ఇనిస్టిట్యూట్లతో తిరుపతి నేడు ఎడ్యుకేషనల్ హబ్‌గా మారిందని, జర్నలిస్టులు కూడా సైన్స్ జర్నలిజంపై అవగాహన కలిగి ఉండాలని డైరెక్టర్ గణేష్ సూచించారు. కార్యక్రమంలో తిరుపతి ఐసర్ రిజిస్ట్రార్ డాక్టర్ సీపీ మోహన్‌కుమార్ పాల్గొన్నారు.



క్లుప్తంగా

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సాదర స్వాగతం


స్వాగతం పలుకుతున్న కలెక్టర్లు, ఇతర అధికారులు

రేణిగుంట: రెండు రోజుల జిల్లా పర్యటన నిమిత్తం శుక్రవారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డికి సాదర స్వాగతం లభించింది. ఆయనకు విమానాశ్రయంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లు వెంకటరమణారెడ్డి, హరినారాయణన్, గిరీషా, జేసీలు బాలాజీ, వెంకటేశ్వర్, తిరుపతి ఈఎంసీ సీఈఓ గౌతమి, ఆర్డీఓలు కనకనరసారెడ్డి, కిరణ్‌కుమార్, తహసీల్దార్ ఉదయ్‌సంతోష్, డీటీ సంతోష్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుమలకు బయల్దేరి వెళ్లారు. శనివారం తిరుమల శ్రీవారి దర్శనానంతరం రాత్రి 8.50గంటలకు హైదరాబాద్‌కు తిరుగుపయనం కానున్నారు.

శ్రీవారి దర్శనానికి 36 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో మొత్తం కంపార్టుమెంట్లు నిండిపోయాయి. క్యూ వెలుపల ఏటీజీహెచ్ వద్దకు చేరుకుంది. గురువారం అర్ధరాత్రి వరకు 58,379 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,950 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.73 కోట్లు భక్తులు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన వారికి సకాలంలోనే దర్శనం లభిస్తోంది. దర్శన టికెట్లు లేని వారికి 36 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన వారు 3 గంటల్లో స్వామిని దర్శించుకోగలుగుతున్నారు.

కాలుష్యం.. పంటలకు విషం


ఈ చిత్రంలో కనిపిస్తున్న తొండమాన్‌పురం దళితవాడకు చెందిన ఎన్.సుబ్బయ్య, కే.గురవయ్య సన్నకారు రైతులు. వీరు ప్రతి ఏడాదీ తమకు ఉన్న కొద్దిపాటి పొలంలో అప్పుచేసి వరిపంట సాగుచేస్తుంటారు. అయితే ప్రతి ఏడాదీ కాపుగున్నేరి సమీపంలోని ఓ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే కాలుష్యపు నీటి వల్ల పొలాలు దెబ్బతింటున్నాయి. దిగుబడి గణనీయంగా తగ్గిపోతోంది. పెట్టుబడీ చేతికందక.. చేసిన అప్పులు తీరక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇదే దళితవాడకు చెందిన ఎన్.చెంగయ్య, ఎన్.బుల్లయ్య, ఎమ్.సుబ్బరామయ్య, నారాయణ తదితర రైతులదీ అదే పరిస్థితి. సుమారు వంద ఎకరాల్లో పంట దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలుష్యపు నీరు రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత యాజమాన్యానికి సూచిస్తున్నా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు.

- పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్య నీటితో పంట పొలాలు నాశనం
- తగ్గిపోతున్న దిగుబడి
- లబోదిబోమంటున్న రైతులు
- చర్యలు తీసుకోవాలని వేడుకోలు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని కాపుగేన్నేరి సమీపంలో పూతలపట్టు–నాయుడుపేట ప్రధాన రహదారి పక్కన సుమారు 60 ఎకరాల్లో 2003లో కోకాకోలా బేవరీజ్ పరిశ్రమ ఏర్పాటు చేశారు. పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి దొరుకుతుందని, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని చుట్టుపక్కల తొండమాన్‌పురం, తొండమనాడు, కాపుగున్నేరి, చల్లపాళెం తదితర గ్రామాల రైతులు సంబరపడ్డారు. పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యపు నీటితో పంటలు నాశనమవుతాయని ఊహించలేకపోయారు. పంట పొలాలపై కాలుష్యపు నీరు రావడంతో భూసారం తగ్గిపోతోంది. ఎన్ని మందులు వేసి.. పంటలు మార్చినా ఆశించిన స్థాయిలో పంట రావడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి సైతం గణనీయంగా పడిపోవడంతో అప్పులపాలవుతున్నట్టు వాపోతున్నారు.


కాలుష్యపు నీటిని చూపుతున్న రైతు సుబ్బయ్య


కాలుష్యపు నీటిని నిలువరించడానికి రైతులు ఏర్పాటు చేసుకున్న రింగ్‌బండ్


పరిశ్రమ నుంచి పంట పొలాల్లోకి వస్తున్న వ్యర్థపు నీరు

నీటిలో దిగితే బొబ్బలే

పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యపు నీటిని తొండమాన్‌పురం పంట పొలాల మీదకు వదిలేస్తున్నారు. అవి పొలాల్లోకి చేరడంతో సాగుచేసిన పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. పలుమార్లు పరిశ్రమ యాజమాన్యానికి విన్నవించినా పట్టించుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. కాలుష్యపు నీటిని వేరే మార్గంలో మళ్లించడానికి నీటిలోకి దిగితే కాళ్లు, చేతులు బొబ్బలు లేచిపోయి విపరీతంగా దురదలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పశువులు పంట కాలువల్లోకి దిగి కాలుష్యపు నీటిని తాగడంతో మృత్యువాత పడుతున్నాయని వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నష్టపరిహారం అందించాలి

పరిశ్రమ ఏర్పడినప్పటి నుంచి కాలుష్యపు నీరు పంట పొలాలపై వదిలేస్తున్నారు. ప్రతి ఏడాదీ ఇదే పరిస్థితి. పంటలు పండక.. దిగుబడి లేక తీవ్రంగా నష్టపోతున్నాం. చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సంబంధిత అధికారులు స్పందించి దెబ్బతింటున్న పంటలను పరిశీలించి, యాజామాన్యం నుంచి నష్టపరిహారం ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలి. – ఎన్.బుల్లయ్య, రైతు

ఆత్మహత్యే శరణ్యం

అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థపునీటికి అడ్డుకట్ట వేయాలి. లేకుంటే ఆత్మహత్యే శరణ్యం. ఇప్పటికే పలుమార్లు పరిశ్రమ వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా యాజమాన్యం స్పందించలేదు.
ఎమ్.సుబ్బరామయ్య, రైతు

రైతులు నష్టపోకుండా చర్యలు

పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థపు నీరు పంట కాలువలో కలిసిపోయి రైతులు సాగుచేస్తున్న పంటలు దెబ్బతింటున్న విషయం ఇప్పటి వరకు తెలియదు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి యాజమాన్యాన్ని పిలిపించి వారితో మాట్లాడి రైతులు నష్టపోకుండా తగుచర్యలు తీసుకుంటాం.
– జరీనా, తహసీల్దార్

గడపగడప అర్జీలకు ప్రాధాన్యం


మాట్లాడుతున్న కలెక్టర్

తిరుపతి అర్బన్: గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చే అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ దృష్టికి వచ్చే సమస్యలను గడువులోపు పూర్తిచేయాలని చెప్పారు. సమస్య పరిష్కారం కాకుంటే ఎందుకు కావడంలేదనే విషయాన్ని అర్జీదారులకు స్పష్టంగా వివరించాలన్నారు. హౌసింగ్ విషయంలో ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. టార్గెట్ ప్రకారం ఉగాదికి పెద్ద ఎత్తున ఇళ్ల ప్రారంభించేలా నిర్మాణాలు పూర్తిచాలన్నారు. జిల్లాలో 73వేల మందికి ఇంటిపట్టాలు ఇచ్చారని అందరూ ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో మహిళా శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి జయలక్ష్మి, డీఎల్‌డీఓ సుశీలాదేవి, మెప్మా పీడీ రాధమ్మ, హౌసింగ్ పీడీ వెంకటేశ్వర్లు, ఈఈ చంద్రశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థిపై దాడి


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్తీక్

నారాయణవనం: బీటెక్ విద్యార్థిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన ఘటన శుక్రవారం సాయంత్రం కలకలం రేపింది. బాధితుని కథనం.. స్థానికంగా ఉన్న ఒక ఇంజినీరింగ్ కళాశాలలో పాకాలకు చెందిన కార్తీక్ బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల మైదానంలో స్నేహితులతో కలిసి బాస్కెట్‌బాల్ ఆడుకుని సాయంత్రం 6 గంటల సమయంలో తాను ఉంటున్న హాస్టల్‌కు బయలుదేరాడు. మార్గమధ్యంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కార్తీక్‌పై దాడిచేసి పరారయ్యారు. అయితే ఈ దాడికి గల కారణాలు తెలియరాలేదు. కార్తీక్‌ను ప్రథమ చికిత్స నిమిత్తం పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

రూ.కోటితో మరుగుదొడ్ల నిర్మాణం

– శాశ్వత ప్రతిపాదికన 120 బాత్‌రూమ్‌లు


పనులను పర్యవేక్షిస్తున్న పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రూ.కోటితో 120 మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్టు శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. జలవినాయకస్వామి ఆలయ సమీపంలో రూ.32 లక్షలతో, రాజగోపురం సమీపంలో రూ.33 లక్షలతో, టూరిస్టు బస్టాండు వద్ద రూ.18 లక్షలతో శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ.. స్వర్ణముఖి నదిలో మురుగునీరు కలవకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు వివరించారు. ఆయన వెంట పాలకమండలి సభ్యులు సాధన మున్నా, అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, కిషోర్, ప్రతాప్, సూర్యప్రసాద్, కాంట్రాక్టర్ హరి ఉన్నారు.

తీరుమారకుంటే వేటు తప్పదు

– ఉపాధి అధికారులపై పీడీ ఫైర్


ఉపాధి అధికారులపై మండిపడుతున్న పీడీ శ్రీనివాసప్రసాద్

దొరవారిసత్రం: గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేయించే క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి మండల స్థాయి అధికారుల వరకు పలువురి పాపం పండిపోయింది. ఇక వేటు తప్పదు' అని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని సమావేశ మందిరంలో శుక్రవారం సూళ్లూరుపేట నియోజకవర్గం స్థాయి ఉపాధిహామీ అధికారులు, టీఏ, ఎఫ్‌లతో ఆయన రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల్లో జరిగిన పనులపై ఆరాతీశారు. కూలీలకు పనుల కల్పన, కూలి పెంపుపై చర్చించారు. పలు అంశాలు వెలుగులోకి రావడంతో ఎఫ్‌ఏలు, టీఏల పనితీరు సక్రమంగా లేదని గుర్తించి వెంటనే వారికి వేతనాలు ఆపేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దొరవారిసత్రంలోని ఎఫ్‌ఏలు, టీఏలు పనులు పెట్టకపోగా రికార్డుల నిర్వహణ కూడా సక్రమంగా లేదన్నారు. పనులు చేయించలేనప్పుడు స్వచ్ఛందగా తప్పుకోవాడం మంచిదని, గ్రామాల్లో ఏ పనులు చేసినా పంచాయతీకి ఆదాయ వనరులు చేకూరేలా ఉండాలి తప్ప పైపైన పార్లతో గోకే పనులు చేయించడం లాంటివి మానుకోవాలని హితవుపలికారు. ఇక నుంచి మీటర్ లోతు లేకుండా పనులు చేస్తే ఎఫ్‌ఏ, టీఏలు ఇబ్బంది పడాల్సి వస్తుందని హెచ్చరించారు. కూలీలు ఉన్నా పనులు కల్పించడంలేదని ఎఫ్‌ఏల తీరుపై ఆగ్రహం వ్యహం చేశారు. ఏపీఓలు క్షేత్ర స్థాయి సిబ్బందిని కాపాడే ప్రయత్నాలు చేస్తే మాత్రం సంబంధిత అధికారులు కూడా ఇళ్లకు వెళ్లాల్సిందేనని హెచ్చరించారు. సమావేశంలో అంబుట్స్ పర్సన్ నరసనాయుడు, ఎంపీడీఓ సింగయ్య పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి


ఆలయం వెలుపల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుబ్రహ్మణ్యం ప్రసాద్ శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమలకు చేరుకున్న ఆయనకు అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

టీటీడీకి ట్రాక్టర్ విరాళం


శ్రీవారికి ట్రాక్టర్‌ను విరాళంగా అందజేస్తున్న దాతలు

కర్ణాటకలోని భాగశ్ కోటకు చెందిన శ్రీ సాయి అగ్రికల్చర్ ట్రేడర్స్ నిర్వాహకులు రూ.6.25 లక్షల విలువైన ట్రాక్టర్‌ను శుక్రవారం టీటీడీకి విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయం ముందు కొత్త వాహనానికి పూజలు నిర్వహించిన అనంతరం దాతలు టీటీడీ తిరుమల డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ జానకిరామిరెడ్డికి వాహన తాళాలు అందజేశారు.

ప్రమాదాల నివారణకు కృషి చేయండి


మాట్లాడుతున్న ఈడీ బ్రహ్మానందరెడ్డి

తిరుపతి అర్బన్: డ్రైవర్లు, మెకానిక్‌లు, కండక్టర్లు సమిష్టిగా కృషిచేస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆపరేషన్స్) బ్రహ్మానందరెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి డిపోకు సంబంధించి గ్యారేజ్‌లో భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రమాదాలకు అవకాశం లేకుండా పనిచేయాలని సూచించారు. కండక్టర్లు బస్సులోని ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని చెప్పారు. డీఎస్పీ కాటమరాజు మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. తిరుపతి డీఎం బాలాజీ, ఏటీఎం రామచంద్రనాయుడు తదితరురు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629

DISTANCE EDUCATION
B.A, B.Com (Gen./Comp.Sci.) B.Sc (All), M.Sc (All), M.A (All), MBA, M.Sc (Comp.Sci.)Diploma (MLT, Dialysis, OTT, Radiology),B.Sc(MLT, OTT, RIT), Regular / Distance for Admission. 9494873721.

Real Estate

FLAT FOR SALE
2BHK & 3 BHK Flat for Sale in GO's Colony, Upadhyaya Nagar, Near Vaikuntapuram Arch, ✆ 86394 24003, 98664 09253.

Ready to Occupay: తిరుపతి S.V.అగ్రికల్చరల్ కాలేజీకి సమీపమున, పేరూరు గ్రామానికి దగ్గరలో రెరా మరియు తుడా అప్రూవల్‌తో నిర్మించిన సిద్ధార్థ అవెన్యూలో 3 BHK & 2 BHK ఫ్లాట్‌లు అమ్మకమునకు సిద్ధంగా కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ✆ 9652430332, 9700801226.

కపిలతీర్థంకు అతి సమీపంలో తిరుపతి NGO's కాలనీలో New Appartment లో 2 BHK Flats అమ్మకానికి కలవు. (No Brokers Pls) సంప్ర: 630 461 0041.

HOUSE FOR SALE
ఇల్లు అమ్మబడును : గూడూరు జామియా మసీదు వీధిలోని 168 Sq.Yards (22 అంకణములు) ఇల్లు అమ్మబడును. అంకణము: 1,70,000/-. 95504 34563, 94931 84752.

PLOTS FOR SALE
Spot Registration Plots for Sale (Investment & Ready for Construction), Final Approved, Best Service,Best Price. ✆ 9000637999.

DTCP Approved 2012 Layout on Main Road, Few Prime Plots 30/60 Ankanams Outright Sale Immediately Backside IISER & Near IIT, Yerpedu, 9741077440.

తిరుపతి కలెక్టర్ ఆఫీస్ కి దగ్గరగా మార్గ్ అపార్ట్‌మెంట్స్ ప్రక్కన తుడ అప్రూవల్ విజయసాయి లేఅవుట్ నందు 50 అం.లు నార్త్ ఫేస్ ప్లాట్ అమ్మబడును. ✆ 07013194069.

కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. తిరుపతి, మంగళం రోడ్డు, 150 అ.ల రోడ్, కమర్షియల్ ప్లాట్ 968 అ.ల, ఉత్తర ముఖం అమ్మబడును. S.V.ఇంజనీరింగ్ దగ్గర, ✆ 99482 00082.

తిరుపతి, రేణిగుంట రోడ్డులోని గొల్లవాని గుంట నందు 40 అంకణాలు కల్గిన East Face Plot అమ్మబడును. సంప్రదించండి సెల్: 9393627572.

WANTED
ఎర్రనేల భూమి కొనుటకు కావలెను. నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూల్ జిల్లాలలో, తక్కువ ధరలో 50 నుండి 500 ఎకరముల వరకు భూమి కావలెను. ✆ 81212 66239

Services

డిస్కౌంట్ సేల్స్
Reddy's Pharmacy, Opp.Vijaya Diagnostic, Tirupati లో అన్ని రకాల మందులపై 10% to 20% డిస్కౌంట్, సర్జికల్& ఎమర్జెన్సీ మెడిసన్స్ హోం డెలివరి కలదు. ✆ 94413 49339.

బంగారం కొనబడును
బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

ASTROLOGY
ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ నేర్పబడును. తేది.12-02-23, ఫోన్ : 99888 66859, www.icasindia.org

BUSINESS SERVICE



BUSINESS OFFER
మంచి ఆదాయంతో పాటుగా గుర్తింపు, గౌరవం మరియు Work Satisfaction కోసం వెతుకుతున్న ఉత్సాహవంతులకు ఒక చక్కని అవకాశం. వివరాలకై సంప్రదించండి: 9392364542

HEALTH CARE



DIABETOLOGIST
డా॥ డి.యస్.రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్, షుగర్, థైరాయిడ్, బి.పి, జ్వరాలు, అత్యాధునిక ల్యాబొరేటరి, ఇ.సి.జి, పాదముల పరీక్షలు కలవు. డి.యస్.ఆర్.డయాబెటిస్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, R.C.రోడ్, తిరుపతి, 0877-2241071.



TOURS & TRAVELS
నాలుగు జ్యోతిర్లింగాల యాత్ర: రేణిగుంట నుండి సపరేట్ రైల్వే స్లీపర్ కోచ్‌లో 13.02.23 యాత్ర ప్రారంభం. ఉజ్జయిని, ఓంకారేశ్వర్, అహ్మదాబాద్, ద్వారక & సోమనాథ్ సందర్శనం 9 రోజులు యాత్ర. పి.వెంకటేశ్వర్లు, 9182441403, 7799396595.

Wanted

WANTED
Urgently Required Experienced ANM / GNM (F) Contact with Biodata Nagamma Hospital, Bhavani Nagar, Tirupati. ✆ 9440076030, 8790348027

తిరుపతిలో ప్రముఖ శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు పనిచేయుటకు ANM, GNM వెంటనే కావలెను. సంప్ర: 9866213014, 0877-2286076

Senior Accountant-with Tally-1 (M/F), Any Degree with MS office & Typewriting-3 (M/F), Company:Phoenix Industries, Chittoor, Share your CV to this Email: info@vellisgroup.com

హోటల్ శరవణ భవన్, తిరుపతి (కపిల తీర్థం దగ్గర) TMLబైపాస్ రోడ్డు నందు పని చేయుటకు వైటర్స్, తందూరి, దోశ మాస్టర్స్, సప్లయర్స్ కావలెను. మంచి జీతం+భోజనం, రూం ఫ్రీ, 9440275999, 0877 7964066.

Wanted ట్రావెల్ డెస్క్, మేనేజర్ Q: 10th to డిగ్రీ, ఇంగ్లీష్ & హిందీ మాట్లాడాలి,జీ:10,000 to 13,000 (12 hours) (Female only). J.K. Travels,Tirupati ✆ 8374248324, 9581141421.

తిరుపతి, శ్రీ అన్నమయ్య ఎంటర్‌ప్రైజెస్ (టైర్స్ షాప్)కు అనుభవం కల్గిన పు/ స్త్రీలు ఉ.8-రా.8వరకు & టాటా ఏసీ డ్రైవింగ్ లైసెన్స్ కల్గిన డ్రైవర్ కావలెను.ఆకర్షణీయమైనజీతం. 9703144469.

Wanted Receptionists, Accountants (B.Com), Clerks & Supervisors. Qlf: Any Degree, Fluency in English & Telugu, Computer Skills. Contact: Sri Mathrudevi Viswashanthi Ashram, Penchalakona, Rapuru (M), SPSR Nellore Dist. Ph: 97051 86006. Email Resume to: smvatrust12@gmail.com

ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8058608588

WANTED Sales Executives, Mechanics Intrested Candidates Can Walk in Sri Durga Motors, SV Auto nagar, Renigunta Road, Tirupati. Cell: 9059927027.

సెక్యూరిటి ఫీల్డ్‌లో మార్కెటింగ్ & ఆపరేషన్స్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. 30 వేలు జీతం+ 20వేలు ఇన్సెంటివ్స్& TA, DA. Mega Force Secutity, Nellore. 76800 77930.

Urgent Requirement BSC Nursing, GNM, ANM, Inter, 10th, Care Takers (M/F) Ex & Freshers. SSK Home Health Care Agency Tirupati. Ph : 70137 98645, 76708 28890

శ్రీరామ్ ఫైనాన్స్ లి. బ్రాంచిలు నందు & మండలాలవారీగా పనిచేయుటకుField Executives కావలెను. డిగ్రీ కల్గి 28సం.లు యువకులు కావలెను. జీతం:15,000 +ఇన్సెం టీవ్ టూ వీలర్ మస్ట్. సంప్ర:kavitha.pasupulet@shriramfinance.me ✆ 9121152397.

చిత్తూరులో 70 సం॥ మహిళకు తోడుగా వుంటూ ఇంటి పని & వంట పనిచేయు 30 సం॥లు పై మహిళ కావలెను, ఉచిత భోజనం, వసతితోపాటు తగిన జీతం. ✆ 70137 76656, 90323 79045

పార్ట్ టైం కాలీ 5,000, మా రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు స్త్రీలు, పురుషులు ఎవరైనా పనిచేయవచ్చును. డైలీ వన్ అవర్ వర్క్ ఫ్రం హోం.98480 43689.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం 16,000/- ✆ 96405 28899, 96406 48899

Wanted 1.Vice Principal, Salary: 16,000/- to 18,000/- 2. Marketing Incharge Salary: 20,000/-+, 3.Female Tele Callers Salary: 8,000/- to 10,000/- Job Location: Tirupati, Contact: 8978180843, 7036316858

ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్‌తో సంప్రదించండి: 9063289246.

ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సప్. 9704987227

గూడూరు నరసింగరావుపేటలోని శ్రీగురుసాయి మందిర్‌నకు ఇద్దరూ పూజారులు కావలెను. ఆసక్తి కరమైన జీతం & ఇంటి బాడుగ ఇవ్వబడును. సంప్రదించండి. 98480 98822, 93926 44167.

VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. ఫోన్: 7995385999.

మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు: 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
Contact
9705444178
951602970

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానము

తమ్మినపట్నం గ్రామం, చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.

ప్రకటన నెం. 2/2023 తేది 26.01.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

పై దేవస్థానమునందు చేపట్టవలసిన అభివృద్ధి పనులు 1) ధ్వజస్తంభమునకు ఇత్తడి కవచము, 2) రాజగోపురమునకు ఉత్తరం, దక్షిణం వైపు అలంకార గోడ నిర్మాణము, 3) దేవస్థానము చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణము చేయుటకు ఆన్‌లైన్ ద్వారా ఈ-టెండర్లు కోరబడుచున్నవి. టెండరు తేది 27-01-2023 నుండి 10-02-2023 వరకు. ఆసక్తి కలిగినవారు https://tender.apeprocurement.gov.in అను వెబ్‌సైట్ ను సందర్శించి టెండరు వేసుకొనవలసినదిగా కోరుచున్నాము. సంప్రదించవలసిన ఫోన్ నెం. 9000733099

ఇట్లు; చైర్మన్ / ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
వెబ్‌సైట్ : www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌సియల్‌టి బెంచ్-2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ శాఖ తేది.30-11-2022 ప్రకారం అనుమతిపొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది), కంపెనీల చట్టం 2013 నందు రిజిస్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేయుటకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడియున్నది. కంపెనీ యొక్క రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఋణం పొందిన [illegible]

[illegible]

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) కె. ధనుంజయ రెడ్డి, తండ్రి : కె. రాధాకృష్ణా రెడ్డి, నివాసము : డోర్ నెం.24-770, 12వ క్రాస్‌రోడ్, సెంట్రల్ అవెన్యూ, మాగుంట లేఅవుట్, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524003. కొత్త చిరునామా : కె. ధనుంజయ రెడ్డి, తండ్రి : కె. రాధాకృష్ణా రెడ్డి, నివాసము : డోర్ నెం.17ఎ, వీధి నెం.ఏ12, [illegible] 12వ క్రాస్‌రోడ్, సెంట్రల్ అవెన్యూ, మాగుంట లేఅవుట్, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524003, 2) టి. బాలగంగాధర్ రెడ్డి, తండ్రి : టి. సుబ్బరామిరెడ్డి, నివాసము : హెచ్.నెం.19-9-6-బి-1, [illegible] నగర్, తిరుపతి టౌన్, మునిసిపల్ కార్పొరేషన్ అండ్ అర్బన్, తిరుపతి మండలం, చిత్తూరు జిల్లా, 3) కె. దీపక్ రామిరెడ్డి, తండ్రి : కె. ధనుంజయ రెడ్డి, నివాసము : డోర్ నెం.24-770, 12వ క్రాస్‌రోడ్, సెంట్రల్ అవెన్యూ, మాగుంట లేఅవుట్, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524003, కొత్త చిరునామా : కె.దీపక్ రామిరెడ్డి, తండ్రి : కె. ధనుంజయ రెడ్డి, నివాసము : డోర్ నెం.16-15-1057/1, 3వ అంతస్తు, [illegible] అవెన్యూ, 2వ క్రాస్‌రోడ్, అపోలో హాస్పిటల్ ఎదురు, నెల్లూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524003.

NPA తేది	13-02-2013
డిమాండ్ నోటీసు తేది	18-11-2022
బకాయి మొత్తం	రూ.20,87,72,502/-
లోను ఋణం మొత్తం	రూ.4,00,00,000/-

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఆస్తి చిరునామా : డి.01-06-2012 నాటి దస్తావేజు నెం.2427/2012 ప్రకారం టి. బాలగంగాధర్ రెడ్డి, తండ్రి : టి. సుబ్బరామిరెడ్డి పేరున గల షెడ్యూలు ఆస్తి : చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్‌డిస్ట్రిక్ట్, తిరుపతి రూరల్ మండలం, సర్వే నెం.371 నందు మొత్తం ఎ.2.62½ సెంట్లు విస్తీర్ణములో ఎ.1.00 సెంట్లు విస్తీర్ణమునకు సంబంధించిన ఆస్తి. దీనికి హద్దులు : తూర్పు : [illegible] మరియు టి. బాలగంగాధర్‌రెడ్డి యొక్క భూమి, పడమర : [illegible] భూమి, ఉత్తరం : [illegible] గ్రామము భూమి హద్దు, దక్షిణం : [illegible] వెళ్ళు నడకమార్గం.

[illegible]

తేది : 27-01-2023
ప్రదేశం : నెల్లూరు
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్రాంచ్ : నెల్లూరు-2 : డి.నెం.26-2-27, 2వ అంతస్తు, [illegible] ప్లాజా, [illegible], నెల్లూరు.